క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుడివాడ టౌన్: విద్యుత్ లైన్ల మరమ్మతులు, ఇతర కారణాలతో శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ టి.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం ఎనిమిది నుంచి 12.30 గంటల వరకు పట్టణ పరిధిలోని పెద ఎరికపాడు, బేతవోలు, వాంబేకాలనీ, ఇందిరా నగర్ కాలనీ, దనియాల పేట, నీలామహల్ సెంటర్, బైపాస్‌రోడ్, టీచర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా మండలంలో శనివారం ఉదయం ఏడు నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని మంటాడ, తాడంకి, గురజాడ, రెడ్డిపాలెం, గొడపాలెం, కూడేరు, ఐనపూరు, లంకపల్లి, అప్పారావుపేట, శ్రీరంగపురం, నమ్మితాలగుంట గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండబోదని పేర్కొన్నారు.

అన్నదానం

పామర్రు: వైఎస్సార్ సీపీ రైతు నాయకుడు దేవిరెడ్డి భాస్కరరెడ్డి వితరణతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మళ్లీ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ బందరు రోడ్డులోని వాసవీ వృద్ధ శరణాలయంలో శుక్రవారం అన్నదానం చేశారు. అనంతరం శరణాలయ నిర్వాహకులు ఘంటసాల భరతుడు వైఎస్సార్ సీపీ నాయకులను కండువాలను కప్పి సత్కరించారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, విజయవాడ కృష్ణా మిల్క్‌యూనియన్ ట్రస్టు బోర్డు జిల్లా సభ్యుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతుల ప్రదానం

గుడివాడ టౌన్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 15వ తేదీ నుంచి రైల్వే ఉద్యోగులకు షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించినట్లు స్టేషన్ మేనేజర్ డి.రమేష్ తెలిపారు. విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో రాజశేఖర్, పృధ్వీరాజ్ జట్టు మొదటి బహుమతి, విజయ్, లవ్‌సారెన్ రెండో బహుమతి, శేషగిరి, కార్తీక్ మూడో బహుమతి సాధించారని పేర్కొన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ గుడివాడ శాఖ కార్యదర్శి సీహెచ్ శివశంకర్ పాల్గొన్నారు.

బహుమతుల అందజేత

తోట్లవల్లూరు: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని పెనమకూరు సర్పంచ్ నందేటి గంగాభవాని సూచించారు. పెనమకూరు జెడ్పీ పాఠశాలలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. గత ఏడాది పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పారిశ్రామికవేత్త తెల్లాకుల శ్రీనివాస్ సహకారంతో భారత యువజన సంఘం ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందజేశారు. సయ్యద్ సమీర్‌కు రూ.3,500 (ప్రథమ), మేడ అంజలికి రూ. 2,500 (ద్వితీయం), ఇంటూరి హనీష్‌కు రూ. 1,500(తృతీయం) నగదు బహుమతులను సర్పంచ్ గంగాభవాని, ఎంపీటీసీ సభ్యుడు మధుబాబు అందజేశారు. పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఓంకారేశ్వరి, యూత్ ప్రతినిధులు మరీదు మధుసూదనరావు, మరీదు యోహాను, లుక్కా శ్రీను, మోర్ల సాయికిరణ్ పాల్గొన్నారు.

దుప్పట్లు, పండ్లు పంపిణీ

కైకలూరు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కైకలూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో రోగులకు రత్నం చారిటబుల్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, పండ్లు శుక్రవారం పంపిణీ చేశారు. చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు డి.రత్నం, సభ్యులు వి.స్టీఫెన్, కె.ప్రభుకుమార్, ఎస్.మురళీ, దానియేలు, రామలక్ష్మీ, రాజకుమారి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



గుడివాడ టౌన్: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనేదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. స్థానిక 19వ వార్డు చెంచుపేటకు చెందిన గద్దం పెద్దింట్లమ్మకు వికలాంగ పెన్షన్‌ను శుక్రవారం మంజూరు చేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ పుట్టుకతోనే అంగవైకల్యం ఉన్న ఈమెకు కొన్ని సాంకేతిక కారణాలతో 30 ఏళ్లగా పెన్షన్ మంజూరు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ విధమైన ప్రత్యేక కేసులకు సంబంధించి సడలింపులు ఇవ్వడంతో ఆమెకు అధికారికంగా పెన్షన్ మంజూరుచేసి ఆమోదపత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. పెన్షన్‌ను జనవరి నుంచి ఇచ్చేలా ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సచివాలయాల ఇన్‌చార్జి ఎ.కృష్ణమోహన్, వైఎస్సార్ సీపీ నాయకులు టీఎస్ రమణకుమార్, బొప్పాల రాజాబాబు, స్వరూపరాణి, పల్లపోతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను మరువకూడదు

గుడివాడరూరల్: స్వాతంత్ర్యం సాధించడం కోసం మహనీయులు చేసిన త్యాగాలను నేటి యువత గుర్తుంచుకుని వారి మార్గాలను అనుసరించాలని గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక డివిజన్ పోలీస్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలను శుక్రవారం నిర్వహించారు. డీఎస్పీ శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించి మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు.

- గుడివాడ మార్కెట్‌లో జరిగిన వేడుకల్లో మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, యార్డ్ సెక్రటరీ భాస్కరరావు, నాయకులు గద్దె రాము పాల్గొన్నారు.
- స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ గద్దే పుష్పరాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ వెంకటరమణ, ఈఓపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు. వన్‌టౌన్, టూటౌన్, తాలూకా పోలీస్ స్టేషన్‌ల వద్ద సీఐలు కె.ఇంద్రశ్రీనివాస్, ఎంఎన్ దుర్గారావు, పి.ఏసుబాబులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కొండేటి వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ కాసాని వేద సుప్రజ, ఏఓ రాజు, ఎంఈఓ శ్రీనివాస్, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య పాల్గొన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్యలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: గణతంత్ర వేడుకలు సందర్భంగా స్థానిక ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీడీఓ పీ మల్లీశ్వరి శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఎంపీడీఓ కార్యలయ ఏఓ రమణరావు, జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు మోత్రు ఏసుబాబు, గంటా కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. వడాలి జెడ్పీ హైస్కూల్లో హెచ్ఎం వి.ప్రభుదాస్, సీనియర్ ఉపాధ్యాయుడు సీహెచ్ నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించి గణతంత్ర వేడుకలను నిర్వహించారు.



గుడివాడ కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఎగురవేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి పూర్ణిమ



పామర్రు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

మొవ్వలో..

మొవ్వ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మొవ్వ గ్రామంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్ జెండాను ఆవిష్కరించి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ విజయలక్ష్మి పాల్గొన్నారు. మొవ్వ గ్రామంలోని న్యాయస్థానంలో న్యాయమూర్తి పి.రాజన్ ఉదయ్ ప్రకాష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జీ సుధాప్రవీణ్, సీడీపీఓ కార్యాలయంలో సీడీపీవో పి భానుమతి, కూచిపూడి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ డీ సందీప్, పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాయంలో ప్రిన్స్‌పాల్ వేదాంతం రామలింగ శాస్త్రి మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: బాల్యంలోనే విద్యార్థులు జాతీయ భావాలను పుణికిపుచ్చుకోవాలని ఎంపీడీఓ డి.శ్రీనివాస్ అన్నారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకల్లో భాగంగా ఎంపీపీ కొడాలి సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీటీ బి.కనకదుర్గ, ఈఓపీఆర్డీ వి.దిలీప్‌కుమార్, గ్రామ సర్పంచి మేడేపల్లి రవికుమార్ పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: తోట్లవల్లూరు మండలంలో గణతంత్ర దిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం. కుసుమకుమారి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ టి. స్వర్ణలత, పీహెచ్‌సీలో డాక్టర్ సాయిప్రసన్న జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాలోఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: స్థానిక ఏలూరు రోడ్‌లోని కోర్టు ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. సీనియర్ సివిల్ జడ్జి కె.పూర్ణిమ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి, ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కె నాగలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

- **ఆర్డీఓ కార్యాలయంలో..** స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓ పి.పద్మావతి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనునాయక్ , డీటీ బాలాజి పాల్గొన్నారు.
- **మున్సిపల్ కార్యాలయంలో..** మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసులు, ఆర్వో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.
- స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఆర్ఎంఓ కృష్ణదొర, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంవీ నారాయణరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

నందివాడలో..

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ వి.భవన్నారాయణ తహసీల్దార్ కార్యాలయంలో, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు జాతీయ జెండాలు ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, ఈఓపీఆర్డీ జి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పూడి సుధాకరరావు, ఏఓ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ టీ సీతామహాలక్ష్మీ జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, ఎంపీటీసీ సభ్యుడు మోహన్ పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.నాగభూషణం జాతీయ జెండాను ఎగురవేశారు.

కలిదిండిలో..

కలిదిండి: మండల పరిధిలో కలిదిండి, కోరుకొల్లు, సానా రుద్రవరం, కొండగి, పడమటిపాలెం, ఆరుతెగలపాడు తదితర గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ దినతేజ్, ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ వంశీ, ఎస్సై ప్రియకుమార్, పాఠశాలల్లో హెచ్ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు బొర్రా సత్యవతి, ఎంఈఓ పి.ప్రభాకరరావు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరిలో జాతీయ సమైక్యతా భావం

పామర్రు: ప్రతిఒక్కరిలో జాతీయ సమైక్యతా భావం మరింతగా పెంపొందేందుకు గణతంత్ర వేడుకలు ఎంతగానో ఉపయోగ పడతాయని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పామర్రులోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయుల చేసిన త్యాగాలను మరువలేమన్నారు. స్వాతంత్ర్య ఫలాలను అన్ని వర్గాలకు అందించేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, కో–ఆప్షన్ సభ్యుడు హస్మతుల్లా పాల్గొన్నారు.

- మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు.
- మండల పరిధిజమీగొల్వేపల్లి పీఏసీఎస్ నందు జాతీయ జెండాను అధ్యక్షురాలు కనుమూరు ధనలక్ష్మీ ఆవిష్కరించారు.
- స్థానిక మార్కెట్‌యార్డులో ఏఎంసీ చైర్‌పర్సన్ తుమ్మల ఉషారాణి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు.



పామర్రు మార్కెట్ యార్డులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఏఎంసీ చైర్మన్



డీఎస్పీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ శ్రీకాంత్



పమిడిముక్కల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వరరావు



తోట్లవల్లూరులో జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ స్వర్ణలత, ఎంపీపీ రాజామణి



గుడివాడలో జెండా ఎగురువేస్తున్న ఆర్డీఓ పద్మావతి



కలిదిండి ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీఓ దినతేజ్

రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకోవాలి



ఏఎంసీ కార్యాలయం వద్ద వేడుకల్లో ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ



కోర్టు వద్ద గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న సీనియర్ జడ్జి వీవీఎస్‌వీ లక్ష్మి, జూనియర్ జడ్జి బి.కిరణ్‌కుమార్

కైకలూరు: ప్రతి పౌరుడు రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కైకలూరు పంచాయతీ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ యార్డు, రైల్వే స్టేషన్ సమీప మన్నా చర్చిలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాల సాధనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీ, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉచ్చుల రాజు, ఏఎంసీ సెక్రటరీ సౌజన్య పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో..

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కైకలూరు కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి వీవీఎస్‌వీ.లక్ష్మి, జూనియర్ సివిల్ జడ్జి బి.కిరణ్ కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు.

ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రాజెక్ట్ నవయాన్ – హ్యూమన్ రైట్స్ సంస్థ ద్వారా ఆటపాక పంచాయతీ శానిటరీ కార్మికులకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఎంపీపీ అడవి కృష్ణ, ఎమ్మెల్యే డీఎన్నార్ తనయుడు దూలం వినయ్ కార్మికులకు కార్డులను అందించారు.



గుడ్లవల్లేరులో జెండాను ఎగురవేసిన ఎంపీపీ సురేష్, ఎంపీడీఓ శ్రీనివాస్



మొవ్వ తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న అధికారులు



ముదినేపల్లిలో మండల పరిషత్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ, ఎంపీడీఓ



నందివాడలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న అధికారులు



పెదపారుపూడిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీఓ సీతామహాలక్ష్మి

పేదలకు పట్టాల పంపిణీ

తాడంకి(పమిడిముక్కల): మండలంలోని తాడంకి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఓ వైపు గణతంత్ర వేడుకలు, మరోవైపు గాంధీ కలలు గన్న గ్రామస్వరాజ్యం దిశగా తాడంకి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్‌ల ప్రారంభోత్సవంతో సందడి నెలకొంది. గ్రామంలో 180 మంది పేదలకు వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని), ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ శుక్రవారం నివేశన స్థల పట్టాలు అందజేశారు. నియోజకవర్గ కబడ్డీ విజేత తాడంకి పురుషుల టీమ్‌ను, మంటాడ మహిళల టీమ్‌ను ఎమ్మెల్యేలు అభినందించారు. ఎంకే బాబు పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, జెడ్పీటీసీ సభ్యుడు యేనుగ వెంకట రమణకుమారి, సర్పంచ్‌లు జంపాన ధనలక్ష్మి, జంపాన వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు కూచిపూడి శ్రీలక్ష్మి, మేరుగ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ బొర్రా చినబాబు, నాయకులు యేనుగ మస్తాన్‌రావు, కొడాలి రాంబాబు, బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు జంపాన శ్రీనివాసగౌడ్, వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి జంపాన పూర్ణిమ పాల్గొన్నారు.



తాడంకిలో పేదలకు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యేలు పేర్ని నాని, కైలే అనిల్‌కుమార్

అంబేడ్కర్ చిత్రపటాల అందజేత

పామర్రు: పామర్రు శివారు శ్యామలాపురానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వెన్నపు నాగస్వామి గ్రామంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటాలను శుక్రవారం బహూకరించారు. రిపబ్లిక్ డేను పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్‌కు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డికి, పామర్రు పోలీస్ స్టేషన్‌కు, ఎంఈఓ కార్యాలయానికి అంబేడ్కర్ చిత్ర పటాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మహేష్, కె విజయకుమార్, వీ ప్రసాద్, కాకుళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ అశోక్‌కుమార్‌కు అంబేడ్కర్ చిత్ర పటాన్ని అందజేస్తున్న విశ్రాంత హెచ్ఎం నాగస్వామి

ముగ్గురు జూదరుల అరెస్టు

తోట్లవల్లూరు: పేకాట శిబిరంపై పోలీసులు దాడి జరిపిన ఘటన మండలంలోని వల్లూరుపాలెంలో జరిగింది. గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్ఐ పి. విశ్వనాథ్ శుక్రవారం దాడి చేసి ముగ్గురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకోవటంతోపాటు రూ. 1,530ను స్వాధీనం చేసుకుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

1న ఏలూరు సభను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తూ పారదర్శక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కార్యకర్తలే ప్రచారకులుగా కథం తొక్కడానికి సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 1న ఏలూరులో నిర్వహించనున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు సమాయత్తం చేయడానికి నియోజవర్గం నాలుగు మండలాల్లో సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధం అనే పోస్టర్లను ఆవిష్కరించారు. కైకలూరు పార్టీ కార్యాలయం, కలిదిండి ఏఎంసీ, మండవల్లి నాగేంద్రస్వామి, ముదినేపల్లి సంగరాయపాలెం కల్యాణ మండపాల్లో సమావేశాలు నిర్వహించారు. ఫిబ్రవరి 1న ఏలూరులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని నాలుగు మండలాల నుంచి వేలాది కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు, ఇటీవల రాష్ట్ర, మండల, జిల్లాస్థాయి పదవులు పొందిన అందరూ హాజరుకావాలని కోరారు. ఎమ్మెల్యే డీఎన్నార్ తనయుడు వినయ్ అన్ని మండలాల్లో ఏర్పాట్లును పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గా ప్రసాద్, రాష్ట్ర హౌసింగ్, క్షత్రియ కార్పొరేషన్ల డైరెక్టర్లు గంటా సంధ్య, నంబూరి శ్రీదేవి, కైకలూరు, కలిదిండి మార్కెట్ యార్డు చైర్మన్లు చేబోయిన వీర్రాజు, కొల్లాటి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు బొడ్డు నోబుల్, ముంగర నరసింహారావు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు భట్రాజు శివాజీ, గుమ్మడి వెంకటేశ్వరరావు, మోత్రూ శివాజీ, తిరుమాని రమేష్, వైస్ ఎంపీపీలు మహమ్మద్ జహీర్, ఆదివిష్ణు, చొప్పర్ల సునీత, రాచూరి రాధా, మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, బేతపూడి ఏసేబురాజు, మోత్రూ ఏసుబాబు, గద్దే ఆనందకుమార్, నాయకులు సయ్యపురాజు గుర్రాజు పాల్గొన్నారు.



సీఎంకు అండగా నిలవడానికి 'సిద్ధం' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

నేడు సచివాలయ భవన ప్రారంభోత్సవం

మంత్రిపాలెం(మొవ్వ): మొవ్వ మండలం మంత్రిపాలెంలో సచివాలయం భవనంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలను శనివారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి జరిగే ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు.

లోకుమూడిలో వికసిత భారత్ సంకల్పయాత్ర

మండవల్లి: లోకుమూడి, కొవ్వాడలంకలో శుక్రవారం వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల ఆర్థిక ప్రగతికి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొవ్వాడలంక సర్పంచ్ జయమంగళ తిరుపతి వెంకన్న, ఏఓ జూపూడి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఎ కొండలు, పీహెచ్‌సీ డాక్టర్లు, బీజేపీ మండల అధ్యక్షుడు ఏసుబాబు పాల్గొన్నారు.